# మహాత్మా! మళ్ళీ జన్మించకు!!!

*రచన: సుంకర*

గడపకోగూండా - లోగిలికోలంచగొండి
సందుకో సారాకొట్టు - మార్గానికో మద్యం షాపు
వీధికో విప్లవకారుడు - టీ జంక్షంకో టెర్రరిస్ట్
పల్లేకోప్రజాద్రోహి - పట్టణానికో నక్సలైట్
మండలానికో మాఫియా - తాలూకాకో తీవ్రవాది
మతానికో మతానాయకుడు - పీఠానికో మతోన్మాది
రాష్ట్రానికో రాజకీయరౌడీ - స్వదేనికో విదేశహస్తం

మహాత్మా! మళ్ళీ జన్మించకు!!!
ఇది నైతిక విలువలు లేని నవనాగరిక ప్రపంచం
స్వార్ధపూరిత రాజకీయహత్యల రణక్షేత్రం
కులరాజకీయకుతంత్రాల కురుక్షేత్రం
ఇది (స)మానవత్వం లేని మహాభారతం!!!

ఆడది అర్ధరాత్రి స్వేచ్ఛగ తిరగేదెన్నడు?
మానవ బాంబుల మారణహోమం ఆగేదెన్నడు?
కోట్లతో ఓట్లు కొనే అప్రజాస్వామిక పాలనకు అంతం ఎప్పుడు?

దోచుకొని దాచుకునే ప్రవృత్తికి నివృత్తి ఎప్పుడు?
రైతుల ఆత్మహత్యలతో గ్రామాభ్యుదయం జరిగేదెన్నడు?
స్వచ్ఛమైన స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛగా పొందేదెన్నడు?
నిస్వార్ధ రాజకీయసేవా సత్పురులారా ..

విశ్వశాంతిని కోరే విజ్ఞానము సాస్త్రవెత్తలారా

విశదీకరించండి విమోచనాసూత్రాలు
నాగరిక నవయుగ వైతాళికులారా ..
నమ్మబలకండి నిజమైన నిష్కృతి నియమాలు

మంచినిపెంచే మనసున్న మేధావులారా ..

మలచండి భావి భారతాన్ని బంగరు భవిష్యత్‌లోకి